క్లుప్తంగా

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరివీధికి సత్కారం



గన్నవరం: స్థానిక జెడ్పీ క్రీడా ప్రాంగణంలో బుధవారం బార్ అసోసియేషన్ గన్నవరం శాఖ నూతన అధ్యక్షుడు తిరివీధి వెంకయ్యను బుధవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా వాకర్స్ అధ్యక్షుడు మదుపల్లి బాలకృష్ణమూర్తి నేతృత్వంలో వాకర్స్ వెంకయ్యకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ న్యాయ సలహాదారుడైన వెంకయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవడం సంతోషకరమన్నారు. ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, కోశాధికారి గంపా సాంబశివరావు, వాకర్స్ ప్రముఖులు కెఎన్. బాబూరావు, ముక్కామల సుబ్బారావు, నిడమర్తి నాగేశ్వరరావు, బొకినాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేటి నుంచి అందుబాటులోకి స్విమ్మింగ్ పూల్

కంకిపాడు: మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో స్విమ్మింగ్ పూల్‌ని ఈనెల 6వ తేదీ నుంచి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కోచ్ నరేంద్ర తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొద్ది రోజులుగా పూల్ అందుబాటులో లేదని, మౌలిక వసతుల కల్పనతో స్విమ్మింగ్ పూల్ గురువారం పునః ప్రారంభం అవుతుందన్నారు. 14 ఏళ్ల లోపు వారికి రూ.వెయ్యి, ఆపై వయస్సు గల వారికి రూ.1,500 చొప్పున ఫీజుగా నిర్ణయించినట్లు నరేంద్ర తెలిపారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

పెనమలూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ సునితాశర్మ తెలిపారు. ఆమె బుధవారం వివరాలు తెలుపుతూ గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పెనమలూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద వైఎస్సార్ ఆసరా చెక్కులు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు హాజరుకావాలని కోరారు.

ఇంటి వద్దే ఫినో బ్యాంక్ సేవలు ప్రారంభం

పెనమలూరు: ఇంటి వద్దే ఫినో బ్యాంకు సేవలు అందిస్తామని ఆ బ్యాంకు ఏపీ, తెలంగాణ జోనల్‌హెడ్ ఇనయతుల్లా అన్నారు. కానూరు అశోక్‌నగర్‌లో నూతనంగా బ్రాంచిని బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 26 జిల్లాల్లో తమ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. బ్యాంక్‌కు ఫోన్ చేస్తే ఏజెంట్ ఇంటికి వచ్చి విత్ డ్రా, డిపాజిట్, చెల్లింపులు ఇంటి వద్దే సేవలు అందిస్తారని పేర్కొన్నారు. బ్యాంకు జీఎం హిమాన్షుమిశ్రా మాట్లాడుతూ పింఛన్, రైతు బంధు, పొదుపు ఖాతాలు, మొబైల్‌రీచార్జి, ఇంటిపన్నులు తదితర సేవలు ఇంటి వద్దే లభిస్తాయన్నారు. తమ బ్యాంకు సేవలను అందరు ఉపయోగించుకోవాలని సూచించారు.

గౌతు లచ్చన్న స్ఫూర్తితో ముందుకు సాగుదాం



ఉయ్యూరు: స్వాతంత్య్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సేన రాష్ట్ర అధ్యక్షుడు శౌంరి నాగరాజు అన్నారు. ఈ నెల 14వ తేదీన ఉయ్యూరులో జరగనున్న బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానోత్సవం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల ప్రాంగణ స్థలాన్ని బుధవారం బీసీ సంక్షేమ సే, బిఎస్‌పి ప్రతినిధులు పరిశీలించారు. అవార్డుల ప్రదానోత్సవ ప్రాంగణానికి సర్దార్ గౌతులచ్చన్న ప్రాంగణంగా నామకరణం చేసి పనులు ప్రారంభించారు. నాగరాజు మాట్లాడుతూ బహుజన సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహనీయుల స్ఫూర్తితో అభ్యుదయ సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హాజరయ్యే కార్యక్రమానికి బడుగు, బలహీన వర్గాలు, సాహితీ అభిమానులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సంక్షేమ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాజుగట్టు శివ, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాసగౌడ్, మైనార్టీ నాయకులు ఖలీల్ రెహమాన్, ప్రతినిధులు బేగ్, గౌతమి, భవాని, రజిని పాల్గొన్నారు.



రామవరప్పాడు రింగ్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యుడు



కేసరపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్, నాయకులు



ఉప్పలూరులో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్‌లు లాం సోనియా, విజయ చంద్రశేఖర్, ఆదర్శకుమార్



నెప్పల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు

దార్శనికుడు జగ్జీవన్‌రామ్

ఉయ్యూరు: బాబూ జగ్జీవన్‌రామ్ దార్శనికులు అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం బుధవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఐదో వార్డు ఇన్‌చార్జి దిరిశం జ్యోతిర్మయి, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉయ్యూరు ప్రధాన సెంటర్లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే పార్థసారథి హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు, కౌన్సిలర్లు తెనాలి పద్మావతి, కూరాడ వెంకటలక్ష్మి, ఎం.లక్ష్మి, కోఆప్షన్ సభ్యురాలు మద్దాలి విద్యశ్రీ, నాయకులు గెత్తం విజయ్‌కుమార్, కొక్కిలిగడ్డ ప్రదీప్, ఎం.జి.రవి, పినమాల నాగకుమార్, ఉయ్యూరు సుధాకర్, డాలి, బళ్లారి చిట్టిబాబు, దిరిశం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. రెవెన్యూ డివిజినల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ మస్తాన్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, వైస్ చైర్మన్లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసాబేగం, కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి..

గన్నవరం రూరల్: భావితరాలకు స్ఫూర్తి భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ అని వక్తలు కీర్తించారు. బుధవారం ఆయన జయంతిని మండలంలోని ముస్తాబాద, సూరంపల్లి, కట్టుబడిపాలెం తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.

గన్నవరంలో..

గన్నవరం: మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతిని గన్నవరం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. కేసరపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీమానిక పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. విగ్రహ కమిటీకి చెందిన మేడూరి పుష్పనాథం, శేషుబాబు, జంపన బుజ్జి, కొడాలి అమర్తయ్య, వరప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నీలం ప్రవీణ్‌కుమార్ పుష్పాంజలి ఘటించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో డిపో మేనేజర్ పి.శివాజీ, పలు అసోసియేషన్ల నేతలు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు ఆదర్శం

రామవరప్పాడు: మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలు అదర్శనీయమని రూరల్ మండల ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిను పురస్కరించుకుని బుధవారం రామవరప్పాడు రింగ్‌లోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు కాకర్లమూడి సువర్ణరాజు, పలువురు సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు, రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి, ఎంపీటీసీ దూరు రత్నం పాల్గొన్నారు.

నిడమానూరులో...

నిడమానూరు నెహ్రూనగర్‌లో సర్పంచ్ శీలం రంగారావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. మూడు బొమ్మల సెంటర్‌లో బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పలువురు నాయకులు నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ పరిమి రమేష్, ఉపసర్పంచ్ అంకం రామకృష్ణ పాల్గొన్నారు.

నున్నలో..

విజయవాడరూరల్ మండలం నున్నలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

కంకిపాడులో..

కంకిపాడు: మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కంకిపాడులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, జగనన్న సచివాలయాల మండల ఇన్‌చార్జి రాచూరి చిరంజీవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అగ్రిబోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఉప్పలూరు పంచాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. జగజ్జీవన్‌రామ్, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కలపాల ప్రకాష్, సర్పంచ్‌లు లాం సోనియా, మేరుగు విజయ చంద్రశేఖర్, సిహెచ్ ఆదర్శకుమార్, ఎంపీటీసీ లాం పార్వతి, దుర్గగుడి బోర్డు మాజీ సభ్యుడు నెరుసు సతీష్, లాం సురేష్ పాల్గొన్నారు. నెప్పల్లి గ్రామంలో పడమర ఎస్సీ కాలనీ జరిగిన జయంతి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నేతలు మండవ కిషోర్‌బాబు, కొణతం గిరిధర్, కోటేశ్వరరావు, నర్రా రమేష్‌బాబు, కొణతం గిరిబాబు, రుద్రయ్య, బత్తుల కామేశ్వరరావు, అప్పికట్ల అమృతరావు, రాయసం వెంకట రమణ, పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో..

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కంకిపాడులోని సంఘ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు.

సీతామహలక్ష్మీ నర్సింగ్ హోంలో..

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక సీతామహలక్ష్మీ నర్సింగ్ హోం ప్రాంగణంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి డాక్టర్ దుట్టా రామచంద్రరావు పూలమాల వేసి నివాళులర్పించారు. బొమ్ములూరు, శేరినరసన్నపాలెం సర్పంచులు కాటూరు విజయభాస్కర్, అడపా అంజిబాబు, పార్టీ నాయకులు యనమదల సాంబశివరావు, నూలు నరసింహారావు, అన్నం సత్యనారాయణ, వేగిరెడ్డి బాలాజీ, మత్తి ఉదయశంకర్, నూకల బాలాజీ, వేగిరెడ్డి సూర్యనారాయణ, చిన్నాల లక్ష్మీనారాయణ, కంచర్ల ప్రకాష్ పాల్గొన్నారు. స్థానిక బండివాని చెరువు గట్టులో జరిగిన కార్యక్రమంలో ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, ఎంపీపీ యర్రగొర్ల నగేష్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఉంగుటూరులో..

ఉంగుటూరు: మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వింత శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతీ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తేలప్రోలు కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో శంకర్‌రెడ్డి పాల్గొని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. సర్పంచ్ దిబోర, విశ్వనాథపల్లి రవికుమార్, ఆదినారాయణ నెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గోపవరపుగూడెంలో..

గన్నవరం రూరల్: మండలంలోని గోపవరపుగూడెంలో మాజీ జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ దుట్టా రామచంద్రరావు



తేలప్రోలులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శంకర్‌రెడ్డి, రవికుమార్

జగ్జీవన్‌రామ్, వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ

పెనమలూరు: మండలంలో మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. పెనమలూరు ఆర్‌సీఎం చర్చ వద్ద ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్, బీఆర్ అంబేడ్కర్, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలను ఆర్టీసీ జోన్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత మహానేతల ఆశయ సాధన కోసం పని చేయాలని సూచించారు. బాబుజగ్జీవన్‌రామ్, బీఆర్ అంబేడ్కర్, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో నేతలు శీలంశ్రీరాములు, మాణిక్యాలరావు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు, చుండూరు శేఖర్‌బాబు, తాళ్లూరి అజయ్‌కుమార్, మట్టాపెద్దబ్బాయి, బంగారు నాగేంద్ర పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్, వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించిన ఆర్టీసీ జోన్ చైర్‌పర్సన్ పద్మావతి

కానూరులో..

కానూరు సనత్‌నగర్ రామాలయం వద్ద బీసీ నేతలు వల్లభనేని మణికంత, ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు చేశారు. ఆయన ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు గాదె శ్రీకాంత్, దారంప్రసాద్, షాబు, గుల్జార్, వల్లభనేని దుర్గాప్రసాద్, సంగాని నాగబాబు పలువురు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

పెనమలూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు పూర్తి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. కానూరు సచివాలయం-3 పరిధి అశోక్‌నగర్‌లో బుధవారం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలని వివరిస్తూ బ్రోచర్లు అందజేశారు. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో తాము జవాబుదారిగా ఉంటామన్నారు. ప్రతి నెలా సకాలంలో పింఛన్, రేషన్ ఇళ్లకు వచ్చి అందజేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్ కోసం లబ్ధిదారులు పడిగాపులు కాసేవారన్నారు. తమ ప్రభుత్వ పాలనలో సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలతో లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అధికారులు దృష్టికి తీసుకు రావాలన్నారు. జగనన్న పాలనకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో తాడిగడప కమిషనర్ ఎస్.ప్రకాశరావు, వైఎస్సార్ సీపీ నాయకులు వేమూరి బాలకృష్ణ, అన్నే శ్రావణ్ కుమార్, తుమ్మల వరదీష్, అంగిరేకుల సీతారామయ్య, చాగంటిపాటి శివరామకృష్ణ, ఈదా రాజేష్, కటికల క్రిష్టోఫర్, పిన్నబోయిన రవి, రమేష్, బబ్లూ, నల్లమోతు జీవన్ పాల్గొన్నారు.



కానూరు అశోక్‌నగర్‌లో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

నున్న పేరంటాలమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ




రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం నున్న గ్రామంలో శ్రీ పేరంటాలమ్మ తిరునాళ్ల సందర్భంగా అమ్మవార్లకు బుధవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు దుట్టా రామచంద్రరావు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కు బడులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అంకమ్మ తల్లి పురమును సందర్శించారు. నున్న పాల కేంద్రం అధ్యక్షుడు బొంతు శ్రీనివాసరెడ్డి, బాలశేఖర్ రెడ్డి, యార్కారెడ్డి కోటిరెడ్డి, ఉయ్యూరు రాజశేఖర్, శ్రీను నాయక్, గంపా శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

గన్నవరం: స్థానిక బుద్దవరం రోడ్డులోని విశ్రాంతి ఉద్యోగుల సేవాభవన్‌లో ఈ నెల 7న వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గన్నవరం శాఖ చైర్‌పర్సన్ చిన్నిమాధవీ బుధవారం తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జనరల్, దంత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమానత్వానికి జగ్జీవన్‌రామ్ బాటలు

చిలకలపూడి(మచిలీపట్నం): భారతదేశ మాజీ ఉప ప్రధాని సమతావాది బాబు జగ్జీవన్‌రామ్ సమానవత్వానికి బాటలు వేశారని కలెక్టర్ పి. రంజిత్‌బాషా అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశపు హాలులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం కలెక్టర్ రంజిత్‌బాషా, జేసీ అపరాజితసింగ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మనుకున్న పరిధిలో ఉన్నతంగా ఎదిగి మన కింది వారిని ఉన్నతస్థాయికి తీసుకురావటమే మహనీయులకు మనమిచ్చే నివాళి అన్నారు. అటువంటి మనస్తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఎలా మనం సమాజంలో ఉపయోగపడాలి, హక్కులు ఎలా సాధించుకోవాలనేది తెలుసుకుని ప్రతిభ, నైపుణ్యంతో ఉన్నతమైన స్థానానికి ఎదగాలన్నారు. ప్రభుత్వం తరపున విద్య, ఆర్థికంగా తోడ్పాటును అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఏఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో జగ్జీవన్‌రామ్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. చిన్న వయసులోనే కార్మిక శాఖగా పనిచేసి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. తొలుత దళిత సంఘాల నాయకులు ప్రొఫెసర్ జగన్మోహనరావు, బేతపూడి మనోహర్‌లు జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. డీఆర్వో వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డెప్యూటీ డైరెక్టర్ కె సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్రలీల, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా చిత్రంలో జేసీ అపరాజిత

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

గన్నవరం రూరల్: రైతు భరోసా పథకానికి కొత్తగా అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్‌ఎల్ తేజశ్వి సూచించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 2023 సంవత్సరానికి కొత్తగా అర్హత ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం నకలు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌తో రైతు భరోసా కేంద్రాలకు రైతులు రావాలని పేర్కొన్నారు. గత సంవత్సరం లబ్ధి పొందిన రైతులు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ఉంగుటూరు: ప్రతిఒక్కరూ తమ వంతుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. ఉంగుటూరు మండలం పొణుకుమాడుకు చెందిన స్వాతంత్య్ర సమరయోధులు సుంకర రాజయ్య, సౌభాగ్యమ్మ దంపతుల కుమారులు సుంకర బాలగంగాధర్ తిలక్, సీతారామ్మోహన్‌రావు(బోసు)ల జ్ఞాపకార్థం వారి కుమారుడు సుంకర రవి తన సొంత నిధులు రూ.15లక్షలు, ఓఎన్జీసీ నిధులు రూ.3లక్షలతో గ్రామంలో కైలాస భూమిని అభివృద్ధి చేశారు. శ్మశాన వాటికలో శివుడి విగ్రహం, అంతిమ సంస్కారాల కోసం షెల్టర్, అక్కడకు వచ్చిన వారు సేదదీరడానికి రేకుల షెడ్డు నూతనంగా నిర్మించారు. విజయవాడ తూర్పు మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాలయంలో జరిగిన సభలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని అన్నారు. సంపద కలిగిన వారు పేద ప్రజలకు తమ వంతు సహకారం అందించాలన్నారు.



సభలో మాట్లాడుతున్న వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రతి ఇంటికీ వెళతాం.. సమస్యలు తెలుసుకుంటాం

పెనమలూరు: ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు జరిగే విధంగా చర్యలు తీసుకుని వారికి అండగా నిలుస్తామని ఇందులో భాగంగా 'మానమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం చేపట్టనున్నామని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తెలిపారు. కానూరులో బుధవారం జగనన్నేమా భవిష్యత్, మానమ్మకం నువ్వే జగనన్న పోస్టర్ ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలతో చేపట్టనున్నామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.1,500 కోట్లకు పైగా సంక్షేమ పథకాలతో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కార్యక్రమంలో కంకిపాడు జెడ్పీటీసీ సభ్యుడు బాకీబాబు, ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, మార్కెట్‌యార్డు చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చాంద్‌బాషా, వేమూరి బాలకృష్ణ, నెర్సు సతీష్, వల్లే నరసింహారావు, తాళ్ల నరేంద్ర, వరప్రసాద్, చిరంజీవి, మండూరు కోటేశ్వరరావు, ఈడే గోపాలకృష్ణ, ఖాదర్, కోసూరి నరేష్, నల్లమోతు జీవన్ పాల్గొన్నారు.



కానూరులో జగనన్నే మా భవిష్యత్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

సంక్షేమ పాలనను గడప గడపకూ తీసుకెళ్లాలి

కంకిపాడు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పాలన, అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు విజ్ఞప్తిచేశారు. మండలంలోని ఈడుపుగల్లు ప్రొద్దుటూరు, చలివేంద్రపాలెం గ్రామాల్లో 'మా నమ్మకం నువ్వే జగన్' సభలను బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు ప్రభుత్వ సంక్షేమ పాలన, అభివృద్ధిపై అవగాహన కల్పించారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కిట్లను పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం సంక్షేమ రాజ్యాన్ని స్థాపిస్తుందన్నారు. ప్రతిపక్షాల విషకుట్రలను భగ్నం చేయాలన్నారు. జగనన్న సచివాలయాల మండల ఇన్‌చార్జి రాచూరి చిరంజీవి కిట్లు తీసుకుని ప్రతి గడపకూ వెళ్లి ప్రజాభిప్రాయ సేకరణ, ప్రతిపక్షాల కుట్రలను వివరిస్తూ చైతన్యం చేసే తీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఈడుపుగల్లు సభలో సచివాలయ కన్వీనర్లకు కిట్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు